జడ్పీ మాజీ చైర్‌పర్సన్ దంపతులను సన్మానించి రాజన్న ప్రసాదం అందజేస్తున్న వేములవాడ బీఆర్ఎస్ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు, జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య

ప్రజల పక్షాన నిలబడి కొట్లాడుదాం

- తల్లి లాంటి పార్టీని కాపాడుకుందాం
- వేములవాడ నియోజకవర్గం బీఆర్ఎస్ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు
- పదవీకాలం ముగిసిన ప్రజాప్రతినిధులకు ఆత్మీయ సన్మానం

వేములవాడ, జూలై 10: ప్రభుత్వం ప్రజా సమస్యలను నిర్లక్ష్యం చేస్తే ప్రజల పక్షాన నిలబడి కొట్లాడుదామని వేములవాడ నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు పిలుపునిచ్చారు. వేములవాడ నియోజకవర్గంలో పదవీకాలం ముగిసిన ఎంపీపీ, జడ్పీటీసీ, ఎంపీటీసీలను ఆయన నివాసంలో బుధవా రం ఆత్మీయ సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి, ఘనంగా సత్కరించారు. ఈ సందర్భం గా చల్మెడ మాట్లాడుతూ, ప్రజా జీవితంలో నిస్వార్థంగా పనిచేసే వారికి ఎప్పటికైనా గుర్తింపు ఉంటుందన్నారు. మాజీలుగా ఉన్న మీరు ప్రజా సమస్యల్లో పాలుపంచుకొని వారికి అండగా నిలిచి ప్రభుత్వాన్ని నిలదీయాలని సూచించారు. ప్రజా సమస్యలను పరిష్కరించే దిశగా ప్రభుత్వ పనితీరును ఎండగట్టాలని వివరించారు. అసెంబ్లీ ఎన్నికల్లో వచ్చిన ఓట్లు పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి రాకపోతే బీజేపీతో కుమ్మక్కై నట్టేనని చేసిన సవాల్ నిజమైందన్నారు. ఉత్తర తెలంగాణలోనే వేములవాడ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి తక్కువ ఓట్లు రావడమే ఇందుకు నిదర్శనమన్నారు. ప్రజల్లో పార్టీ బలంగా ఉందని వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటుదామని సూచించారు. రైతులకు రుణమా ఫీ ఆగస్టు 15లోపు చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చినట్లుగానే మధ్యమానేరు నిర్వాసితులకు కూడా ఎన్నికల సమయంలో ఇచ్చిన 5లక్షల 40 వేల రూపాయల నగదు అందజేతపై కూడా కటాఫ్ డేట్ చెప్పాలని ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు సవాల్ విసిరారు. జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య మాట్లాడు తూ, రాజకీయాల్లో రిటైర్మెంట్ ఉండదని, వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రజలకు సేవ చేయాలని గుర్తు చేశారు. పార్టీ తిరిగి అధికారంలోకి వచ్చేందుకు ప్రతి ఒక్కరం సైనికుల్లా పని చేద్దామని పిలుపునిచ్చారు. జడ్పీ మాజీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ మాట్లాడుతూ, పనిచేసే వారికి తప్పనిసరిగా పదవులు వస్తాయన్నారు. అనంతరం మాజీ ఎంపీపీలు, జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, కోఆప్షన్ సభ్యులను పార్టీ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు, జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్యతో కలిసి ఘనంగా సన్మానించి మెమెంటోలను అందజేశారు. కా ర్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి, రాఘవరెడ్డి, రవికుమార్, మాజీ ఎంపీపీలు ఉమా రత్నాకర్ రావు, స్వరూప మహేశ్, చంద్రయ్య గౌడ్, బైరగోని లావణ్య, మాజీ జడ్పీటీసీలు మ్యాకల రవి, ఏశ వాణి, నాగం భూమయ్య, సెస్ డైరెక్టర్ రేగులపాటి హరిచరణ్‌రావు, మాజీ వైస్ ఎంపీపీ ఆర్సీ రావు, కిరణ్ రావు, మందాల అబ్రహం, పార్టీ మండలాధ్యక్షులు గోస్కుల రవి, సత్తి రెడ్డి, మల్యాల దేవయ్య, కమలాకర్, సింగిల్ విండో చైర్మన్ బండ నరసయ్య యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్లు ప్రభాకర్‌రావు, ఏనుగుల శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీలు, నాయకుడు పెంటయ్య తదితరులున్నారు.

పర్యావరణాన్ని కాపాడుకుందాం

- ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్
- మన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటిన నాయకులు

వేములవాడ, జూలై 10: ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. వన మహోత్సవంలో భాగంగా బుధవారం వేములవాడ పురపాలక సంఘం పరిధిలోని బాలానగర్ కోర్టు రహదారిలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పచ్చదనాన్ని పెంపొందించుకొని భావితరాలకు స్వచ్ఛమైన గాలిని అందించాల్సిన బాధ్యత మన మీద ఉందని చెప్పారు. పట్టణంలోని ప్రతి కాలనీలో మొక్కలు నాటి కాపాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి, కమిషనర్ అన్వేశ్, వైస్ చైర్మన్ బింగి మహేశ్, కౌన్సిలర్లు జోగిని శంకర్, నరాల శేఖర్, ఇప్పపూల అజయ్, గోలి మహేశ్, మేనేజర్ సంపత్ రెడ్డి, నాయకులు పుల్కం రాజు, సంగె స్వామి, సాగరం వెంకట స్వామి, కొక్కుల రాజు, అంబటి చంద్రశేఖర్, అన్నారం శ్రీనివాస్, సుమంత్ రెడ్డి తదితరులున్నారు.

వేములవాడ: బాలనగర్‌లో మొక్క నాటుతున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, మున్సిపల్ చైర్‌పర్సన్ మాధవి, వైస్ చైర్మన్ మహేశ్, కౌన్సిలర్లు

సహకార సంఘాల అభివృద్ధికి పెద్దపీట

చందుర్తి, జూలై 10: సహకార సంఘాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. బుధవారం చందుర్తి మండలం మూడపల్లి గ్రామంలో ప్యాక్స్ ఆధ్వర్యంలో రూ.50 లక్షల నాబార్డ్ నిధులతో ఏర్పాటు చేసిన పెట్రోల్ బంక్‌ను కేడీసీసీబీ చైర్మన్ కొండూరి రవీందర్ రావుతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్యాక్స్ చైర్మన్లు తిప్పని శ్రీనివాస్, జలగం కిషన్‌రావు, ఏనుగు తిరుపతి రెడ్డి, సెస్ డైరెక్టర్ పొన్నాల శ్రీనివాస రావు, వైస్ చైర్మన్ మోహన్, డైరెక్టర్లు కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు బాణాల రవీందర్ రెడ్డి, మాజీ సర్పంచులు జువ్వాడి అనిల్ రావు, చిలుక అంజిబాబు, సీఈవోలు గంగారెడ్డి, శ్రీవర్ధన్‌లున్నారు.

కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలి

తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేస్తున్న సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు

వేములవాడ రూరల్, జూలై 10: గ్రామ పంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని కోరుతూ సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎల్లారెడ్డి ఆధ్వర్యంలో వేములవాడ తహసీల్దార్ మహేశ్‌కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఎల్లారెడ్డి మాట్లాడుతూ, కార్మికులకు అండగా ఉండాల్సిన ప్రభుత్వాలే మోసం చేస్తున్నాయన్నారు. బీజేపీ ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను ఆపాలని, కార్మికులందరికీ కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలన్నారు. పెండింగ్ వేతనాలు చెల్లించి కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు నర్సయ్య,అనిల్, క్రాంతి, లక్ష్మీనారాయణ, శంకర్, మల్లయ్య, ఎల్లయ్య, బాబు, రాజు, నర్సయ్య, అంజయ్య, శంకర్, రాజు, రఘు, భీమయ్య తదితరులున్నారు.

ఒలింపియాడ్‌లో విజ్ఞాన్ విద్యార్థుల ప్రతిభ

విజ్ఞాన్ పాఠశాలలో మెడల్స్, ప్రశంసా పత్రాలను చూపుతున్న విద్యార్థులు

ఎల్లారెడ్డిపేట, జూలై 10: మండల కేంద్రంలోని విజ్ఞాన్ ఇంగ్లిష్ మీడియం విద్యార్థులు ఇద్దరు ఒలింపియాడ్ ఆల్ ఇండియా టాలెంట్ టెస్ట్‌లో ఉత్తమ ప్రతిభను కనబరిచారు. బుధవారం అందుకు సంబంధించిన వివరాలను కరస్పాండెంట్ లతీఫ్ తెలిపారు. సురభి ధనూజ ఆల్ ఇండియా 6వ ర్యాంకు, బుర్క నిహాల్ 15వ ర్యాంకు సాధించారు. అలాగే ఎక్స్‌లెన్స్ మోడల్‌లో ఆకుల సాయిచంద్, మహ్మద్ అర్మాన్, సీఎచ్ శరణ్య, ఎస్ ధనుంజ, పీ.అక్షయ, కే సాహితి, గోల్డ్‌మెడల్ సాధించగా జోహ, ధరణి, సీఎచ్ రిశ్వత్ సిల్వర్ మెడల్, టీ హాసిని, ఎన్ అభిష్ట, టీ అలేఖ్య బ్రాన్జ్ మెడల్స్ సాధించినట్లు తెలిపారు. మెడల్స్, ప్రశంసా పత్రాలను విద్యార్థులకు అందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శరత్‌కుమార్, ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.

ఘనంగా ఆషాఢ బోనాలు



బోనాల కార్యక్రమంలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకుడు మనోహర్‌రెడ్డి

వేములవాడ టౌన్, జూలై 10 : ఆషాఢమాసం సందర్భంగా బుధవారం పట్టణంలోని తూర్పువాడ మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో చిలుకవాడలోని మున్నూరుకాపు కులస్తులు, ఆరెకటిక సం ఘం, లాడ్జి అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో బోనాల ఉత్సవాన్ని నిర్వహించారు. మహిళలు బోనాలతో వచ్చి మత్తడి పోచమ్మ అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. ఇక్కడ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, మున్నూరుకాపు సంఘం నాయకులు కొండ దేవయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ బింగి మహేశ్, కూరగాయల కొమురయ్య, చిలుక రమేశ్, నామాల పోశెట్టి, బీఆర్ఎస్ నాయకులు ఏనుగు మనోహర్‌రెడ్డి, రామతీర్థపు రాజులున్నారు.

ఖాతాదారుల సంక్షేమానికి కృషి

బాధిత కుటుంబ సభ్యులకు చెక్కు అందజేస్తున్న కేడీసీసీబీ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు

సిరిసిల్ల టౌన్, జూలై 10: ఖాతాదారుల సంక్షేమానికి బ్యాంకు ద్వారా తమ వంతు కృషి చేస్తున్నామని కేడీసీసీబీ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు అన్నారు. జిల్లా కేంద్రంలోని కేడీసీసీబీ కార్యాలయంలో బుధవారం ఇటీవల మరణించిన బ్యాంకు ఖాతాదారులు గట్టు బాల్‌రెడ్డి, కంచర్ల శ్రీనివాస్, ఇటిక్యాల బాలమల్లు, గౌరు రాజయ్య, మంచికట్ల అర్చన కుటుంబ సభ్యులకు బ్యాంకు ద్వారా మంజూరైన (పీఎంజేజేబీవై) రూ.2 లక్షల చెక్కులను ఆయన పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, బ్యాంకులోని ఖాతాదారులు అందరూ బీమా పథకంలో చేరాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కేడీసీసీబీ డైరెక్టర్ వీరబత్తిని కమలాకర్, ప్యాక్స్ చైర్మన్లు బండి దేవదాస్, జెల్ల కిషన్, ఏనుగు తిరుపతిరెడ్డి, బ్యాంకు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

బ్యాంక్ నిర్మాణ పనులు పూర్తి చేయాలి

వేములవాడ రూరల్, జూలై 10: వేములవాడ పట్టణంలో నూతనంగా నిర్మిస్తున్న కేడీసీసీబీ పనులు త్వరగా పూర్తిచేయాలని కరీంనగర్ కేడీసీసీబీ చైర్మన్ కొండూరి రవీందర్ రావు పేర్కొన్నారు. బుధవారం వేములవాడ మండల పరిషత్ ఆవరణలో నూతనంగా నిర్మిస్తున్న కేడీసీసీబీ బ్యాంక్‌ను ఆయన పరిశీలించి, మాట్లాడారు. కొత్తగా బ్యాంక్ నిర్మాణ పనులు పూర్తి దశకు చేరుకున్నాయన్నారు. 15 రోజుల్లో పనులు పూర్తి చేయాలని వారికి సూచించారు. అనంతరం బ్యాంక్ పనులను పరిశీలించి పలు సూచనలు అందజేశారు. ఆయన వెంట వేములవాడ ప్రాథమిక సహకార సంఘం చైర్మన్ ఏనుగు తిరుపతిరెడ్డి, వేములవాడ బ్రాంచ్ మేనేజర్ సాయి, మూడపల్లి మాజీ సర్పంచ్ చిలుక అంజి బాబు తదితరులున్నారు.

రోడ్డు పనుల నిధులు రద్దు చేశారు

- బీఆర్ఎస్ ముస్తాబాద్ మండలాధ్యక్షుడు బొంపెల్లి సురేందర్‌రావు

మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

ముస్తాబాద్, జూలై 10 : ముస్తాబాద్ నుంచి సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలాన్ని కలిపే ప్రధాన రహదారి ఏడు కిలోమీటర్ల డబుల్ రోడ్డు పనులకు మంజూరైన రూ.14 కోట్ల నిధులు రద్దు చేశారని బీఆర్ఎస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మండలంలోని పార్టీ కార్యాలయంలో మండల శాఖ ఆధ్వర్యంలో బుధవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మండలాధ్యక్షుడు బొంపెల్లి సురేందర్‌రావు మాట్లాడుతూ, డబుల్ రోడ్డు కోసం ముస్తాబాద్ నుంచి రాజక్కపేట వరకు 7.8.2023 అగ్రిమెంట్ చేసి 11.12.2023 అగ్రిమెంట్ మంజూరు చేశారన్నారు. బీఆర్ఎస్ హయాంలో మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు డబుల్ రోడ్డును రూ.14 కోట్లతో మంజూరు చేశారని పేర్కొన్నారు. కాగా కొత్తగావచ్చిన వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం సదరు అగ్రిమెంట్‌ను 24.2.2024 రోజున (క్యాన్సిల్) రద్దు చేసిందన్నారు. అప్పటి జీవో కాపీని ప్రెస్‌కు అందిస్తున్నామని తెలిపారు. ఈ ప్రాంత ప్రజల చిరకాల వాంఛ అయిన రోడ్డును మంజూరు చేయాలని మండల పక్షాన డిమాండ్ చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు ఎద్దండి నరసింహారెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు చెవుల మల్లేశం, మెంగని మనోహర్, మాజీ సర్పంచ్ నల్ల నర్సయ్య, మండల యూత్ అధ్యక్షుడు శీలం స్వామి, బీఆర్ఎస్‌వీ మండల యూత్ అధ్యక్షుడు ఎండీ నవాజ్, బీఆర్ఎస్ నాయకులు కోడె శ్రీనివాస్, కంచం నర్సింహులు, జాల భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించండి

- హైకోర్టు న్యాయమూర్తిని కలిసిన వేములవాడ న్యాయవాదులు

వేములవాడ, జూలై 10 : వేములవాడ కోర్టుకు సంబంధించిన పలు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ బుధవారం హైకోర్టు న్యాయమూర్తి, జిల్లా కోర్టు పోలియో జడ్జి రాధారాణిని వేములవాడ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కలిసి విన్నవించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గుడిసె సదానందం మాట్లాడుతూ, వేములవాడ రెవెన్యూ డివిజన్, పోలీస్ సబ్ డివిజన్‌లో భాగమైన కోనరావుపేట మండలం ప్రస్తుతం సిరిసిల్ల కోర్టు పరిధిలో ఉన్నందున దానిని వేములవాడ కోర్టు పరిధిలోకి తీసుకురావాలని తదితర సమస్యలపై కోరినట్లు ఆయన పేర్కొన్నారు. దీనికి హైకోర్టు న్యాయమూర్తి సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అవదూత రజనీకాంత్, న్యాయవాదులు నాగుల సత్యనారాయణ, వేముల సుధాకర్ రెడ్డి, పొత్తూరి అనిల్ కుమార్, నక్క దివాకర్, గడ్డం సత్యనారాయణరెడ్డి, నాగుల సంపత్, పంపరి శంకరయ్య, గుజ్జె మనోహర్ ఉన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

కలెక్టరేట్, జూలై 10 : జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ 'ఆత్మ' ద్వారా దేశీ (డిప్లొమా ఇన్ అగ్రికల్చర్ ఎక్స్‌టెన్షన్ సర్వీసెస్ ఫర్ ఇన్‌పుట్ డీలర్స్) ప్రవేశాల కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కలెక్టర్, 'ఆత్మ' చైర్మన్ సందీప్‌కుమార్ ఝా బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లాలోని ఎరువు విక్రయ, క్రిమిసంహారక లైసెన్స్, 10వ తరగతి విద్యార్హత కలిగి ఉన్న డీలర్ల నుంచి దరఖాస్తులు కోరుతున్నామని తెలిపారు. ఈ కోర్సులో 48 వారాలు వారానికి ఒకరోజు శిక్షణ ఇస్తామన్నారు. అలాగే జిల్లాలో దేశీ బ్యాచ్‌లు నిర్వహించడానికి ఇద్దరు సమన్వయకర్తలు (ఫెసిలిటేటర్స్)కు కూడా దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని వెల్లడించారు. సమన్వయకర్త దరఖాస్తుదారులు వ్యవసాయ డిగ్రీ లేదా పీజీ పూర్తిచేసి 5 సంవత్సరాలు వ్యవసాయానికి సంబంధించిన రంగంలో పనిచేసిన అనుభవం కలిగి ఉండాలని, లేదా వ్యవసాయశాఖ, కృషి విజ్ఞాన కేంద్రం లేదా వ్యవసాయ విశ్వవిద్యాలయంలో 20సంవత్సరాలు పనిచేసిన అనుభవం కలిగి ఉండాలని తెలిపారు. వివరాలకు ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆత్మ జిల్లా కార్యాలయంలో సంప్రదించాలన్నారు. దరఖాస్తులను ప్రభుత్వ పనిరోజుల్లో ప్రాజెక్ట్ డైరెక్టర్, ఆత్మ (వ్యవసాయ శాఖ), రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యాలయం రూమ్ నెం.ఎస్ 14, రెండో అంతస్తు, జిల్లా సమీకృత అధికారుల కార్యాలయాల సముదాయ భవనం (న్యూకలెక్టరేట్)లో ఈనెల31సాయంత్రం 5గంటల్లోగా సమర్పించాలని కోరారు.

అంగన్‌వాడీ బడి అంటే 'అమ్మ ఒడి'

కలెక్టరేట్, జూలై 10 : అంగన్‌వాడీ బడి అంటేనే 'అమ్మ ఒడి' లాంటిదని మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క పేర్కొన్నారు. బుధవారం మంత్రి సీతక్క వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా అధికారులకు సూచనలు సలహాలు అందజేశారు. ఈ సందర్భంగా మహిళా శిశు సంక్షేమ శాఖ చేపట్టిన పలు కార్యక్రమాల పై ఆమె సమీక్షించారు. వచ్చే సోమవారం నుంచి వారం రోజులపాటు అంగన్‌వాడీ బాట నిర్వహించాలని ఆదేశించారు. జిల్లాలో జరుగుతున్న గ్రోత్ మానిటరింగ్‌పై అంగన్‌వాడీ కేంద్రాలలో సమయపాలన గురించి సరుకులు ఎలా ఇసున్నారు, సరైన నాణ్యతలో ఇస్తున్నారా, అందరూ సమయపాలన పాటిస్తున్నారా అని ఆరా తీశారు. తప్పనిసరిగా తనిఖీలు నిర్వహించి ప్రతి టీచర్‌కి మార్గదర్శనం చేయాలని సూచించారు. ఇక్కడ జిల్లా సంక్షేమాధికారి లక్ష్మీరాజం, అడిషనల్ సీడీపీవో సుచరిత ఉన్నారు.

హనుమాన్ ఆలయ హుండీ ఆదాయం రూ 3.83 లక్షలు

వేములవాడ రూరల్, జూలై 10: వేములవాడ మండలం అగ్రహారం హనుమాన్ ఆలయం హుండీ ఆదాయం రూ.3.83 లక్షలు సమకూరినట్లు ఈవో మారుతి తెలిపారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ, రెండు నెలల హుండీ లెక్కింపు ఉదయం 10 గంటలకు ప్రారంభించగా రూ.3.83 లక్షలు ఆదాయం సమకూరిందన్నారు. కార్యక్రమంలో పర్యవేక్షకులు సత్యనారాయణ, వ్యవస్థాపక ధర్మకర్త గౌరిశెట్టి మహేందర్, సత్యసాయి సేవా సమతి సభ్యులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

సింగారంలో 'ఊర కందూరు'

ఎల్లారెడ్డిపేట, జూలై 10: ఏండ్ల నాటి సవారీ (పీరీ) విరిగి పోవడంతో కొత్తది చేయించిన సందర్భంగా సింగారంలో ఊర కందూరు (సామూహిక భోజనాలు) నిర్వహించారు. బుధవారం నిజాం కాలం నాటి పీరీ విరిగి పోవడంతో రూ.1.50 లక్షలతో కొత్త సవారీ (పీరీ)ని దాని స్థానంలో ప్రతిష్ఠించారు. ఊరందరికీ విందు భోజనాలు ఏర్పాటు చేశారు.

గీత కార్మికుడికి గాయాలు

కోనరావుపేట, జూలై 10: తాటిచెట్టు పైనుంచి గీత కార్మికుడికి తీవ్రగాయాలయ్యాయి. మండలంలోని ధర్మారం గ్రామానికి చెందిన అతికం శ్రీనివాస్‌గౌడ్ అనే గీత కార్మికుడు కులవృత్తిలో భాగంగా ఉదయాన్నే కల్లును తీసేందుకు తాటిచెట్టు పైకి ఎక్కాడు. ప్రమాదవశాత్తు గౌడు నడుముకు ఉన్న మోకజారి కింద పడ్డాడు. దీంతో తల భాగంలో తీవ్రగాయాలు కాగా, తోటి కార్మికులు గమనించి ఇంటికి తీసుకువెళ్లారు. గ్రామంలో ప్రథమ చికిత్స చేయించిన అనంతరం సిరిసిల్లలోని ప్రైవేట్ దవాఖానకు తరలించారు. పరీక్షించిన వైద్యులు ముఖం భాగంలో ఎముక విరిగినట్లు తెలిపారు. కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గౌడ కులస్తులు కోరుతున్నారు.

ఉపాధి కల్పించి ఆత్మహత్యలు నివారించాలి

సమావేశంలో మాట్లాడుతున్న పంతం రవి

రాజన్న సిరిసిల్ల, జూలై 10 (నమస్తే తెలంగాణ) : నేతన్నలకు ఉపాధి కల్పించి ఆత్మహత్యలను నివారించాలని సీపీఐ అనుబంధ సంస్థ లాల్‌బావుటా చేనేత, పవర్‌లూం కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పంతం రవి డిమాండ్ చేశారు. వస్త్ర పరిశ్రమ సంక్షోభంలో కూరుకుపోయి నేత కార్మికులు ఆత్మహత్యలు చేసుకున్నా కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. బుధవారం సిరిసిల్ల పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం వస్త్ర పరిశ్రమకు బతుకమ్మ చీరల ఆర్డర్లు ఇవ్వకపోవడం వల్ల ఆరునెలలుగా పనిలేక కార్మికులు ఆకలితో అలమటిస్తున్నారన్నారు. ఇప్పటికే పనిలేక కుటుంబాన్ని పోషించలేక అనేక మంది కార్మికులు ఆత్మహత్యలు చేసుకున్న విషయాన్ని గుర్తు చేశారు. మరో వార్పిన్ కార్మికుడు బుధవారం ఆత్మహత్యాయత్నం చేసుకోవడం బాధాకరమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి సిరిసిల్ల కార్మికులకు కష్టాలు మొదలయ్యాయని విమర్శించారు. ఉపాధి లేక 30 వేల మంది కార్మికులు రోడ్డున పడి, పదుల సంఖ్యలో ఆత్మహత్యలు చేసుకుంటున్నా సంబంధిత శాఖామాత్యులు స్పందించక పోవడం శోచనీయమన్నారు. వస్త్ర పరిశ్రమ సంక్షోభానికి కారణమైన విద్యుత్ సమస్యలు, ఉపాధి కల్పించాలని కోరుతూ కార్మిక సంఘాలు, యజమానులు, ఆసాముల సంఘాలు పలు మార్లు ప్రభుత్వానికి, జిల్లా ఇన్‌చార్జి మంత్రికి కలిసి మొరపెట్టుకున్నా సమస్య పరిష్కారానికి ఏమాత్రం చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. బతుకమ్మ చీరల పెండింగ్ బకాయిలు రూ.150 కోట్లు విడుదల చేసినట్లు ప్రభుత్వం చెబుతున్నప్పటికీ, అందుకు సంబంధించిన వివరాలు చేనేత జౌళిశాఖ వద్ద కానీ, యజమానులకు ఇచ్చినవి ఎన్ని అన్నది స్పష్టత లేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి సిరిసిల్ల వస్త్ర పరిశ్రమలో నెలకొన్న సంక్షోభాన్ని నివారించి, కార్మికుల ఆత్మహత్యలను నివారించాలని ఆయన డిమాండ్ చేశారు. సమావేశంలో నాయకులు వేణు, ఇనగంటి రాజు, గంధం సదానందం, రాయమల్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ బీమా చేసుకోవాలి

వేములవాడ రూరల్/బోయినపల్లి, జూలై 10: అర్హులైన ప్రతి ఒక్కరూ పోస్టల్ బీమా చేసుకోవాలని పోస్టల్ శాఖ సూపరింటెండెంట్ శివాజీ కోరారు. బుధవారం వేములవాడ రూరల్ మండలం వ ట్టెంల గ్రామంలోని పోస్ట్ ఆఫీస్‌లో ఇటీవల ప్రమాదంలో మృతిచెందిన బోయినపల్లి మండలం దుంద్రపల్లికి చెందిన కందుల భూమారెడ్డి మృతిచెందగా వారి కుటుంబానికి టాటా ఏఐజీ ప్రమాద బీమా కింద రూ.10 లక్షల చెక్కు అందజేశారు. కార్యక్రమంలో మేనేజర్ రాజేశ్, రేవతి, పోస్టల్ ఇన్‌స్పెక్టర్ అశోక్‌కుమార్, స్వామి, మల్లేశం, బీపీఎం రాజు, పోస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

ఇల్లంతకుంట, జూలై 10 : సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్యాధికారి సుమన్ మోహన్‌రావు సూచించారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంతోపాటు అనంతగిరి అరోగ్య ఉప కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సీజనల్ వ్యాధులు రాకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారి శరణ్య రాజ్, ఆయూష్ వైద్యాధికారి శరణ్య, హెచ్ఈవో రమణ, సూపర్‌వైజర్లు నయీం, జవహర్, వైద్య సిబ్బంది ఉన్నారు.

శాంతి భద్రతల పరిరక్షణకు సహకరించాలి

రుద్రంగి, జూలై 10: నేరరహిత సమాజమే లక్ష్యమని, శాంతి భద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి అన్నారు. బుధవారం రుద్రంగి పోలీస్ స్టేషన్ తనిఖీ చేసి కార్యాలయంలోని కేసులకు సంబంధించిన రికార్డులు, రిసెప్షన్, లాకప్, టెక్నికల్ రూం, పరిసరాలను వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి పరిశీంచారు. ఇక్కడ సీఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ అశోక్, సిబ్బంది ఉన్నారు.

ఒకరి రిమాండ్

వేములవాడ, జూలై 10: వేములవాడ పట్టణానికి చెందిన వోడ్యాల వేణు స్థలం కొనగోలు చేసి డబ్బులు ఇవ్వకుండా బెదిరింపులకు పాల్పడుతుండడంతో అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించామని బుధవారం ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. అనుపురం ఆర్ అండ్‌ఆర్ కాలనీ చెందిన బొమ్మళ లక్ష్మి తిప్పాపూర్ శివారులో స్థలం ఉండగా అది విక్రయించి కూతురు పెళ్లి చేయాలని అనుకుందని తెలిపారు. అయితే వేములవాడ పట్టణానికి చెందిన వేణు లక్ష్మీ ప్లాటును రిజిస్ట్రేషన్ చేసుకొని రూ.ఆరు లక్షలు ఇస్తానని నమ్మబలికి మోసం చేశాడని 2022 లో నే పోలీసులను ఆశ్రయించిందన్నారు. ఈ కేసులో అరెస్టయిన వేణు తర్వాత తిరిగి వచ్చి పెద్ద మనుషుల సమక్షంలో రూ.8లక్షల 50వేల రూపాయలు ఇస్తేనే తిరిగి స్థలం ఇస్తానని డిమాండ్ చేశాడన్నారు. లక్ష రూపాయలు కూడా తీసుకొని స్థలం రిజిస్ట్రేషన్ చేయకుండా కులం పేరుతో దూషించాడని బాధిత మహిళ లక్ష్మీ ఫిర్యాదు మేరకు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేశామన్నారు. వేములవాడ పట్టణ, కరీంనగర్ వన్ టౌన్, టూ టౌన్ పోలీస్ స్టేషన్లలో పలు చీటింగ్ కేసులు, బెదిరింపు కేసులు, భూ సమస్యల సెటిల్మెంట్‌పై కేసులు నమోదు కాగా, అతడిపై రౌడీషీట్ కూడా ఓప